

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఐసిఎల్ బ్లాస్టింగ్‌తో గోశాల విలవిల.. మూగజీవాల 'మేత'పై క్వారీ కాలుష్యం..

గాయాల పాలవుతున్న ఆవులు.. మరో ప్రాంతానికి 60 గోవుల తరలింపు..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల : మూగజీవాలైన గోవులను సంరక్షించి వాటిని పోషించడం ద్వారా సమాజ హితంలో తా నూ ఓ భాగస్వామిని కావాలని ఓ వ్యక్తి సంకల్పించారు.8 సంవత్సరాల క్రితం ముద్దనూరు రోడ్డు నిడి జువ్వి గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులతో గోశాలను ఏర్పాటు చేశారు. అయితే పక్కనే ది ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ (అల్ట్రాటెక్) సిమెంటు పరిశ్రమకు చెందిన సున్నపు రాయి క్వారీ ఉంది. నిత్యం పరిశ్రమ అవసరాల కోసం క్వారీలో సున్నపురాయి తవ్వకాలకు వీలుగా బ్లాస్టింగ్ చేస్తుంటారు. ఆ సమయంలో భూమి కనిపించడంతోపాటు పెద్ద ఎత్తున బండ రాళ్లు గాలిలోకి లేచి పడతాయి. బ్లాస్టింగ్ కోసం తొలుత సాయంత్రం వేళ 5 నుండి ఆరు గంటల మధ్య గంట పాటు రంధ్రాలు వేస్తారు. ఆ సమయంలో ధూళి తీవ్రత అధికమై కాలుష్యం ఏర్పడి గోశాలలో గోవుల కోసం నిల్వ ఉంచిన మేత పై (వరిగడ్డి) పడుతోంది. ఈ కారణంగా గోవులు వరిగడ్డిని తినలేక అవస్థలు పడడంతో పాటు రోగాల బారిన పడుతున్నాయని గోశాల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే బ్లాస్టింగ్ ధాటికి భూమి కనిపిస్తుండడంతో గోశాలలోని నీటి తొట్లు నెర్రలు భారీ ధ్వంసం అవుతున్నాయి. దీంతో గోవులకు తాగేందుకు నీరు, తినేందుకు వరిగడ్డి కరువు అవుతూ బక్క చిక్కి పోతుండడంతో నిర్వాహకులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఒక దశలో 75 వరకు ఇక్కడ గోవులు ఉండేవి. వీటి పరిరక్షణకు ఐసిఎల్ క్వారీ బ్లాస్టింగ్ అడ్డ%శీ%కిగా మారిన నేపథ్యంలో గోశాలలోని 60 ఆవులను మరో ప్రాంతానికి తరలించగా ప్రస్తుతం ఇక్కడ 15 గోవులు మాత్రమే ఉన్నాయి. ఆవులు మేత కోసం పరిశ్రమ భూముల వైపు వెళితే సెక్యూరిటీ సిబ్బంది వాటిని కొడుతున్నారని నిర్వాహకులు వాపోతున్నారు. అలాగే బ్లాస్టింగ్ సమయంలో

రాళ్లు ఎగిరిపడి గోవులకు గాయాలవుతున్నాయని వారు గుర్తు చేశారు. తాము పలుమార్లు పరిశ్రమ అధికారుల దృష్టికి సమస్యను తీసుకుపోయినప్పటికీ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి గోశాల నిర్వహణకు అన్ని రకాల అనుమతులు పొందినప్పటికీ బ్లాస్టింగ్ దాటికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా పరిశ్రమ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ చేస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అధిక మోతాదులో బ్లాస్టింగ్ సామాగ్రిని వినియో గిస్తున్నారని ఈ కారణంగా నే బ్లాస్టింగ్ తీవ్రత అధికంగా ఉంటోందని ఈ ప్రాంత వాసులు గుర్తు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని గోశాల నిర్వహణకు వీలుగా చర్యలు తీసుకోవాల్సి ఉంది...

కడప-బెంగళూరు రైల్వేలైన్ ఇప్పుడు గర్తొచ్చిందా..

మిథున్‌రెడ్డికి ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సూటి ప్రశ్న



విశాలాంధ్ర-పులివెందుల: కడప-బెంగళూరు లైల్వేలైన్ రాజంపేట ఎంపీ మిధున్‌రెడ్డికి ఇప్పుడు గుర్తొచ్చిందా అంటూ ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. రాయచోటిలో కడప-బెంగళూరు లైల్వేలైన్ ఏర్పాటుపై మిధున్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పు పట్టారు. ఈ సందర్భంగా రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో గుర్తుకురాని కడప-లైల్వేలైన్ హాఠాత్తుగా గుర్తుతెచ్చుకుని కూటమి ప్రభుత్వంపై మిధున్‌రెడ్డి ఆరోపణలు చేయడం తగదన్నారు. రైల్వే లైన్‌పై తాను కేంద్ర రైల్వేశాఖ మంత్రిని కలిశానని మిధున్‌రెడ్డి చెప్పడం శుద్ధ అపద్ధమన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రైల్వేలైన్ ఏర్పాటుకు 50శాతం నిధులు ఎందుకు ఇవ్వలేకపోయారో మిధున్‌రెడ్డి గ్రహిస్తే బాగుంటుందన్నారు. ముఖ్యంగా కడప-బెంగళూరు రైల్వేలైన్ ఏర్పాటుతో రాయలసీమ అభివృద్ధి వికేంద్రీకరణ చెందుతుందని తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చెప్పామన్నారు. కానీ ఇందుకు వైసిపి అధినేత జగన్ ససేమిరా అన్నారన్నారు. అంతేకాదు కడప-బెంగళూరు రైల్వేలైన్‌ను ఎత్తేసి కొత్తగా ముద్దనూరు పులివెందుల మీదుగా ముదిగుబ్బకు వెళ్లే మార్గం ఏర్పాటు చేయాలని జగన్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాసిన వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. సర్వేకోసం రూ.10లక్షలు మంజూరు చేసిన మాట వాస్తవమా కాదా అన్న విషయంపై మిధున్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆనాడే రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.1500కోట్లు ఖర్చుచేసివుంటే రైల్వేలైన్ ఎప్పుడో పూర్తయ్యేదన్నారు. కనీసం రూపాయి కూడా ఖర్చుచేయలేదన్నారు.ఏమీ తెలియనట్లు నంగనాచి మాటలు మిధున్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. మరోసారి ఇలాంటి నిరాధారమైన ప్రకటనలు చేస్తే బాగుండదని హెచ్చరించారు.

రాజకీయ కుట్రలో భాగమే డీకే శ్రీనివాస్, కల్పజ అరెస్ట్

వారి ఆస్తులు కాజేసేందుకు కుట్ర :పారిశ్రామిక వేత్త అమర్నాథ్

విశాలాంధ్ర- మదనపల్లె : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న స్వర్గీయ డీకే ఆదికేశవలు నాయుడు కుటుంబాన్ని రాజకీయంగా సమాధి చేసేందుకే కుట్రలో భాగంగా డీకే శ్రీనివాస్, డీకే కల్పజ, హ్యూమన్ రైట్స్ డిఎస్పీ మోహన్‌లను అరెస్టు చేశారని పారిశ్రామికవేత్త అమర్నాథ్ స్పష్టం చేశారు. గురువారం పట్టణంలో దేవతనగర్‌లోని తన స్వగృహంలో అమర్నాథ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ డీకే ఆదికేశవులు నాయుడు అంటే తెలియని వారు లేరన్నారు. టీటీడీ పాలకమండలి చైర్మన్ గా పనిచేసిన డీకే ఆది కేశవలు నాయుడు ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన కుమారుడు డికే శ్రీనివాస్, కుమార్తె కల్పజ బెంగళూరులో స్థిర నివాసం ఉంటున్నారని, అయితే గత ఆరేళ్ల క్రితం వీరి వద్ద డ్రైవర్ పనిచేస్తున్న రఘునాథ్ వారి ఇంటిలోనే చనిపోతే ఇన్నాళ్ల తర్వాత ఆ మరణాన్ని డీకే శ్రీనివాస్, కల్పజ లకు అంటగట్టి రాజకీయ కుట్ర చేశారని ఆరోపించారు. వీరితో పాటు అప్పట్లో ఉన్న హ్యూమన్ రైట్స్ డిఎస్పి మోహన్ సైతం సిబిఐ అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. డీకే ఫ్యామిలీకి ఉన్న ఆస్తులను కాజేయడానికి కుట్రలు పన్నుతున్నారని, నిజం నిర్భయంగా తెలుస్తుందని, డీకే శ్రీనివాస్ కల్పజ లు కడిగిన ముత్యం లా బయటకు వస్తారన్నారు. వారితో 30 ఏళ్లుగా ఉన్న డ్రైవర్ ను చంపాల్సిన అవసరం వారికి లేదని, అతని ఇంట్లోనే స్వతహాగా చనిపోయాడని పోలీసులు, కోర్టు నిర్ధారించినా తిరిగి వారిపై విషం కక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టి నిర్దోషులైన డీకే శ్రీనివాస్, కల్పజ, మోహన్ లను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాయల్ గణి, గట్టు చంద్రశేఖర్, గల్లా భాస్కర్, నసీబ్, నరేష్ నాయుడు, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

గాలివీడు ఎస్సైగా నరసింహారెడ్డి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-గాలివీడు:మండల నూతన ఎస్సైగా జె. నరసింహారెడ్డి గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.అన్నమయ్య జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు గాలివీడు పోలీస్ స్టేషన్‌కు కొత్తగా నియమితులైన ఆయన ఎస్సైగా విధులు చేపట్టారు.ఇప్పటివరకు గాలివీడులో విధులు నిర్వహించిన ఎస్ఐ రామకృష్ణ రాజంపేటకు బదిలీపై వెళ్లారు. కొత్త ఎస్ఐ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ జె. నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలో పేకాట, కోడిపందేలు తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి ప్రజలతో సమన్వయంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి ఆతిథ్యమిచ్చిన సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర- అట్లూరు: కడప జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడి హెూదాలో తొలిసారి బద్వేల్ లోని కడప డిసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి. నివాసానికి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి. వచ్చారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డికి ఘనంగా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గౌరవ ప్రదంగా తన నివాసానికి ఆహ్వానించి శాలువా గజమాలతో సన్మానించారు. అనంతరం సూర్యనారాయణ రెడ్డి ఇచ్చిన తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్ సూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీని పేదలకు బడుగు బలహీన వర్గాలకు అత్యంత దగ్గర చేయాలని వారి అభ్యున్నతికి పార్టీ దోహదపడేలా కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని ఈ సందర్భంగా చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి. నెల్లూరు డిసిసి బ్యాంక్ చైర్మన్ ధనుంజయ రెడ్డి. బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు గోడిరమణారెడ్డి, రామచంద్రారెడ్డి,అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి బోవిల్ల. అబ్బిరెడ్డి గారి నరసింహారెడ్డికార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అటల్ బీహారి వాజ్ పేయి 101వ జయంతిని పురస్కరించుకొని సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పట్టణంలోని వాజ్ పాయ్ నగర్ నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ శిబిరంలో డాక్టర్ బద్వేలి శివప్రసాద రెడ్డి పాల్గొని స్లమ్ లోని ప్రజలకు ఆరోగ్యంపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. అనంతరం 22మందికి వైద్య పరిక్షలు చేసి అవసరమైన వారికి ఎస్ఐఆర్డిఎస్ తరుపున ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్డిఎస్ ప్రెసిడెంట్ ఎంవి సుబ్బారెడ్డి, సెక్రటరీ ఒంటెద్దు చెన్నమ్మ, సభ్యులు చంద్ర ఓబుళరెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి, పెద్దన్న, శిల్పలత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి అభినందనలు తెలియజేసిన ఆర్గనైజింగ్ సెక్రటరీ రఫీ

విశాలాంధ్ర - పులివెందుల: కడప జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నూతనంగా నియమితులైన షేక్ మహమ్మద్ రఫీ మర్యాదపూర్వకంగా గురువారం ఎమ్మెల్సీ నివాసంలో కలిశారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ షేక్ మహమ్మద్ రఫీ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, రఫీ పార్టీకి కృషి చేసినందుకు గాను అధిష్టానం ఈ పదవి లభించిందని, భవిష్యత్తులో మరెన్నో బాధ్యతాయుతమైన పదవులు చేపట్టి పార్టీకి మరింత సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బొజ్జా మైసూరా రెడ్డి, తాళ్ళపల్లి వేంకటేశ్వర రెడ్డి ,శ్రీ జ్ఞానేశ్వర్ నాయుడు , కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కొండారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణం నందు అన్నమా హాస్టల్ టౌన్ చర్చ్ నందు క్రిస్మస్ వేడుకలలోతెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండా రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండారెడ్డిని చర్చ్ పాస్టర్లు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల హరినాథ్ రెడ్డి, పొలిమేర రవీంద్ర నాథ్ రెడ్డి, బోనం గురివి రెడ్డి పాల్గొన్నారు.

ప్రపంచంలో సకల జీవరాశులను సృష్టించేది దేవుడే -చైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ప్రపంచంలో సకల జీవరాశులను సృష్టించేది దేవుడే అని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు. ఎస్ఎఎల్‌సి చర్చిలో క్రైస్తవ సోదరులు, ఫాస్టర్ ఆహ్వానం మేరకు గురువారం ఎస్ఎఎల్‌సి చర్చిలో రూపానందరెడ్డి, ఆయన అనుచర బృందం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.ఈ ప్రార్థనలలో మలిశెట్టి మురళీధర్ గౌడ్, సుబ్బరాజు, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్,పులెల రమేష్ బాబు,యామల శిద్దేశ్వర,మౌలా పఠాన్,తిరుపతి శేఖర్ సుబ్బరామిరెడ్డి, రామరాజు,పోకల మణి, కొమ్మా శివకుమార్,చెరువు జయరాం, పసల మార్టిన్, ప్రదీప్,ఎదుక ప్రభాకర్, రత్నంబాబు,సిహెచ్ విజయ్ ఖన్న,బాబ్జీ పాల్గొన్నారు.

విధేయతకు పట్టం పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా కొమ్మాశివ

విశాలాంధ్ర-రైల్వేకోదూరు: అన్నమయ్య జిల్లా రైల్వేకోదూరు కు రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు కీలక పదవి లభించింది.బొజ్జావారిపల్లి గ్రామానికి చెందిన కొమ్మా శివకుమార్ కు రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు కీలక పదవి వరించింది.తెలుగుదేశంపార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారని తెలుగుదేశంపార్టీ హైకమాండ్ గుర్తించి పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షుల పదవికి అర్హుడని అధిష్టానం ఎంపిక చేసింది. రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా ఎంపికైనట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అదేశాల మేరకు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఐటీ కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు అద్వర్యంలో ఉత్తర్వులు వచ్చాయి.కొమ్మా శివకుమార్ విద్యార్ది దశ నుంచి రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించారు.ఎన్నో ఒడుదుడుకులు ఎదురైనా ఎదుర్కొని పార్టీలో నిలబడ్డారు.జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా కీలక పదవి లబించడంతో కొమ్మా శివకుమార్ కు మరింత బాధ్యత పెరిగింది. తెలుగుదేశంపార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మొదటి నుంచి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ దశల వారీగా కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు అనేక పదవులను సాదించారు. పదవి రావడానికి కృషి చేసిన సహకరించిన కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి అబిమానాన్ని చాటుకున్నారు.

క్రిస్మస్ అంటే నిరీక్షణ.. ప్రేమ.. చీకటి నుంచి వెలుగులోకి రావడం

విశాలాంధ్ర-మదనపల్లె: అత్యంత వైభవంగా క్రిస్మస్ వేడుకలు చైతన్య స్వఛరేద సేవా సంస్థ లో క్రిస్మస్ వేడుకలు చాలా ఆహ్లాద కరమైన, వాతావరణం లో సంస్థ చే నడవబడు తున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలను సుందరంగా అలంకరించి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి వ్యాఖ్యతగా జనరల్ సెక్రటరీ కవిత రాణి వ్యవహరించగా శానిటోరియం కు చెందిన శ్రీ విజయ్ కుమార్ గుడ్ న్యూస్ విశిష్ట అతిథిగా విచ్చేశారు. కెనడాలో ఉన్నటువంటి విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు మన సంస్థకు ప్రతినెల 25వ తేదీన గత మూడున్నర సంవత్సరాలుగా అత్యంత పోషక విలువలతో కూడిన మాంసాహార భోజనం అందజేస్తూ వస్తున్నారు. పిల్లల ఆటలు పాటలు నృత్యాలు ఆహుతుల ను ఆకట్టుకున్నాయి. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్, ట్రెజరర్ పట్నం గిరిజమ్మాల్, మొదలియార్ సంఘం నాగరాజు పాల్గొన్నారు. అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.వి. యస్.బాబు మాట్లాడుతూ క్రిస్మస్ అంటే ప్రేమకు ప్రతిరూపమని నిస్వార్ధమైన సేవ తో పాటు ప్రతిఫలం ఆశించని పరులకు మేలు చేయడమే క్రిస్మస్ యొక్క అర్థమని క్రిస్మస్ అంటే ఒకరోజు పండుగ కాదని మరియు వారికి సేవ చేసే ఒక అదుతేమైన మానసిక స్థితి అని అన్నారు. జనరల్ సెక్రెటరీ కవిత రాణి మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశము అని విభిన్న కులాలకు మతాలకు కాణాచి అయినా మన దేశంలో ప్రతి ఒక్కరు క్రిస్మస్ ని కన్నుల పండుగ జరుపుకుంటున్నారని అన్నారు. ఏపీఎం గుడ్ న్యూస్ శానిటోరియం వ్యవస్థాపకులు శ్రీ విజయ్ కుమార్ మాట్లాడుతూ మానవ దేహమే దేవాలయం అని మానవ సేవే మాధవ సేవ అని అన్నారు క్రిస్మస్ కేక్ కట్ చేసిన తర్వాత పిల్లలందరికీ మాంసాహారం భోజనం అందజేసి శ్రీ విజయ్ కుమార్ ని చైతన్య స్వఛరేద సేవా సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మోమెంటో మరియు దుష్యాలువ తో సత్కరించారు.

లోక రక్షకుడు ఏసు ప్రభువు: దైవజనులు సుధీర్, ప్రభు కుమార్

హెూరేబు ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: ఆదియందు భూమి ఆకాశములను సృజించిన వాడే లోక రక్షకుడు ఏసుప్రభువు అని దైవజనులు సుధీర్, ప్రభు కుమార్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ఎగువ గడ్డ హెూరేబు ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దైవజనులు సుధీర్, ప్రభు కుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం లోక రక్షణ కొరకు అన్నారు. క్రీస్తు జననం లోకానికి ఐదు సందేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. వాటిలో ప్రధానంగా రక్షణ, పాప క్షమాపణ, సమాధానము, విశ్వాసం, దేవుని సన్నిధి అని బోధించారు. బైబిల్ లో ఉన్నటువంటి 66 పుస్తకాలలో ఉన్నటువంటి లేఖల భాగాలను ఏసుక్రీస్తు ప్రభువు నెరవేర్చారు. అనంతరం క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఏసుక్రీస్తు యొక్క జన్మ వృత్తాన్ని ఆదికాండము, మత్తయి సువార్త, లూకా సువార్త పుస్తకాలలో ఉన్నటువంటి రూవచనాలను బోధించారు. ప్రతి క్రైస్తవ సోదరులు దేవుని యందు విశ్వాసం కలిగి ఉండాలని బోధించారు. ఏసుప్రభువు జన్మించక ముందే కొన్ని వేల సంవత్సరాల క్రితం ప్రవక్తలు ఆయన జననం గురించి గ్రంథాలలో ప్రవచించారన్నారు. ప్రపంచంలో బైబిల్ గ్రంధానికి ఏది సాటి రాదన్నారు. విజ్ఞానానికి, శాస్త్రవేత్తలకు అంతు చక్కని విషయాలు కూడా బైబిల్ లో ముందే లిఖించబడ్డాయన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులు, సోదరీమణులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, యవ్వనస్తులు, విశ్వాసులు పాల్గొన్నారు.

హిందువుల ఐక్యతతోనే సనాతన ధర్మ పరిరక్షణ

ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు

విశాలాంధ్ర-గాలివీడు: భారతీయ సనాతన సంస్కృతి,సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమని, హిందువులంతా ఐక్యతతో ఉండి సనాతన హైందవ ధర్మ పరిరక్షణకు కట్టుబడి నిలవాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవహ వేణుగోపాల్ నాయుడు పిలుపునిచ్చారు.గాలివీడు పట్టణంలో గురువారం హిందూ సమ్మేళన సమితి కన్వీనర్ గొట్లమిట్ట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాలివీటి గంగమ్మ ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర బస్టాండ్, హైస్కూల్, గేటు కూడలి మీదుగా రామాలయం వద్దకు చేరుకుని అక్కడ జరిగిన బహిరంగ సభలో హిందూ సోదరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, సత్యం స్వామి మాట్లాడుతూ హిందూ ధర్మం, సంస్కృతి, సమాజంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ధార్మిక కోణంలో సంపూర్ణ అవగాహన అవసరమని,భవిష్యత్ కార్యక్రమాల ద్వారా హిందూ ఐక్యతను, ఉనికిని మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. భారతదేశానికి సర్వ మానవ సౌభ్రాతత్వాన్ని ప్రపంచానికి అందించే శక్తి ఉందని, దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వక్తలు పిలుపునిచ్చారు. భారతీయ ధర్మం ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని ఆకాంక్షించారు. చివరగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించగా,మంత్రంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి భోజన వసతి కల్పించారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం :టీడీపి జిల్లా అధ్యక్షులు భూపేష్

విశాలాంధ్ర-మైలవరం : క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమని టీడీపి జిల్లా అధ్యక్షులు భూపేష్ పేర్కొన్నారు.క్రీస్తు జన్మదిన సందర్భంగా జమ్మలమడుగు టీడీపి కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్, రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రేమ, శాంతి, సౌభ్రతత్వం వంటి విలువలు క్రిస్మస్ సందేశం ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలంతా ఐక్యత, పరస్పర గౌరవం మరింత బలపడేలా ఇలాంటి వేడుకలు దోహదపడతాయన్నారు. క్రిస్మస్ పండుగ అంటేనే ప్రేమ, శాంతి, సౌప్రతృత్వం మానవత్వానికి ప్రత్యేకత నిలుస్తుందన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు మైలవరం మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి, చేరెడ్డి చెన్నకేశవ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ చిన్న పాపిరెడ్డి,మండల కార్యదర్శి బాల హుస్సేన్ రెడ్డి,రాష్ట్ర టిడిపి నేతలు సూర్యపెద్ది రాజు యాదవ్, కొండయ్య యాదవ్, పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మాజీ ఎంపిటిసి నరసింహులు యాదవ్, గురువయ్య యాదవ్ నీలికంట రెడ్డి, ఉపేంద్రనాథ్ రెడ్డి మొదలగువారు క్రైస్తవులకు క్రీస్తు జన్మ శుభాకాంక్షలు తెలిపారు.

పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా ఓబునేని రంగయ్య యాదవ్

విశాలాంధ్ర-చిట్వేల్ : తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడితే ప్రతి ఒక్కరికి పార్టీలో సుముఖస్థానం వరిస్తుండదానికి తనకు దక్కిన పదవి నిదర్శనమని నూతనంగా ఎన్నికైన టిడిపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఓబినేని రంగయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు టిడిపి అధిష్టానం మేరకు బుధవారం వెలువడిన సమాచారం మేరకు తనకు స్థానం దక్కడంతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపిలో నమ్ముకున్న వారికి పార్టీలో సముచిత స్నానం కల్పించిన టిడిపి అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లె శ్రీనివాసరావు యాదవ్ , రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగువాసి ప్రసాద్ బాబు, రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్క రూపానంద రెడ్డి, రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు, టిడిపి నియోజకవర్గ యువ నాయకులు ముక్కసాయి వికాస్ రెడ్డి సహకారం అందించి పార్టీని నమ్ముకున్న వారికి పెద్ద పీట వేశారన్న కీర్తి తెలుగుదేశం పార్టీకి దక్కుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసింది అన్నారు. చిట్వేలి మండల పరిధిలోని చెర్లోపల్లి, గ్రామంలో నివాసం ఉంటున్న రైతు కుటుంబానికి ఇంతటి ఘనత రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. తెలుగుదేశం పార్టీలో పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని గుర్తు చేశారు. ఈ పదవి నాకు అలంకారం కాదని ఒక బాధ్యతగా తీసుకొని తెలుగుదేశం పార్టీకి సేవలందిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. చిట్వేలి మండల టిడిపి యువనాయకులు రాజుగుంట నరసింహ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. మండల వ్యాప్తంగా అందరికీ సహకార అందిస్తూ తెలుగుదేశం పార్టీని అభివృద్ధి వైపు తీసుకు వెళ్లేందుకు అందరినీ సమాయత్తం చేస్తూ ముందుకు వెళుతున్న ఆయనకు ఆయన సహకారానికి కృతజ్ఞుడనై ఉంటానన్నారు. పార్లమెంట్ పరిధిలో ఉన్న టిడిపి నాయకులు అందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన వెల్లడించారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి -పుత్రా ప్రసాద్ వాల్మీకి

విశాలాంధ్ర- మదనపల్లె : అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం మాలేపాడు గ్రామంలో వాల్మీకి బోయల గిరిజన హక్కులు, రిజర్వేషన్ల అంశంపై గురువారం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మహర్షి వాల్మీకి బోయ సంఘం యూత్ వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్రా ప్రసాద్ వాల్మీకి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పుత్రా ప్రసాద్ వాల్మీకి మాట్లాడుతూ, వాల్మీకి బోయలను షెడ్యూల్డ్ ట్రైబ్స్ జాబితాలో చేర్చాలనే డిమాండ్ సంవత్సరాలుగా పెండింగ్లో ఉందని తెలిపారు. 2017 సంవత్సరంలో అప్పటి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాల్మీకి బోయలను గిరిజన తెగల జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఇప్పటికీ ఆ తీర్మానం అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని గంభీరంగా పరిగణించి, కేంద్ర ప్రభుత్వంతో వెంటనే చర్చలు జరిపి, శాసనసభ తీర్మానాన్ని అమలు చేయించే బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వాల్మీకి బోయలు చారిత్రకంగా అరణ్య ప్రాంతాల్లో జీవిస్తూ, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్నారని, అయినా ఇప్పటికీ గిరిజనులకు లభించే హక్కులు, రిజర్వేషన్లు అందకుండా వెనుకబడిపోయారని తెలిపారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చితే విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం వంటి రంగాల్లో అభివృద్ధికి దోహదపడుతుందని, ఇది ఒక వర్గానికి మాత్రమే కాకుండా సమాజ సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ డిమాండ్ నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పుత్రా పెద్ద శ్రీనివాసులు, మండ్యం శ్రీనివాసులు, బాలనాగు లక్ష్మణ్, పిల్లి నాగరాజ, ఎం. నరేష్, పి.గంగాద్రి, పుత్రా మణి, ఆనంద్, పి. శ్రీనివాసులు, ఎం. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట టీడీపీ కార్యదర్శిగా ఎంవి రమణ యాదవ్

విశాలాంధ్ర-రాయచోటి : తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి ఎంవి రమణ యాదవ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డిని రాయచోటి టీడీపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీ కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన ఎంవి రమణ యాదవ్‌కు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అభినందనలు తెలుపుతూ సత్కరించారు.పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమణ యాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాకు పదవి ఇవ్వడం ఆనందంగా ఉందని ఇది మరింత బాధ్యతను పెంచుతుందని పేర్కొన్నారు రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎండపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్దన్ రెడ్డి, కాలేజీ రాజా, ఎరికిల డెవలప్మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కంప శేఖర్, సోడి వెంకటేశ్వర యాదవ్ పాల్గొన్నారు.

బీరం విద్యాసంస్థల్లో పూర్వ విద్యార్థుల స్ఫూర్తి సమాగమం

విశాలాంధ్ర-చెన్నూరు : దేశం నలుమూలల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పూర్వ విద్యార్థుల స్ఫూర్తి సమాగమం, విద్యార్థుల స్వప్నాలకు రెక్కలను తొడిగింది." కడప%-%కర్నూలు హైవే కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్‌రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో పూర్వ విద్యార్థుల స్ఫూర్తి సమ్మేళనం గురువారం ఎంతో ఆత్మీయంగా జరిగింది. గతంలో ఈ పాఠశాలలో చదివి, ప్రస్తుతం ఐఐటి, ఎన్ఐటి, ఐఐఐటి వంటి ప్రతిష్ఠాత్మక జాతీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పూర్వ విద్యార్థులు స్వగృహ విద్యాలయానికి వచ్చి చిన్నారులతో తమ అనుభవాలను పంచుకున్నారు.జాతీయ స్థాయి ప్రవేశపరీక్షలను అధిగమించి ముందుకెళ్లిన ఈ విద్యార్థులు తమ ప్రయాణంలోని విజయం%-%వైఫల్యాలు, క్రమశిక్షణ, దృఢ సంకల్పం, సమయ నియంత్రణ, ఒత్తిడిని ఎదుర్కోవడం వంటి అంశాలను వివరించారు. తమ అనుభవాలను ఉదాహరణగా తీసుకుని "ఐఐటి/ఎన్ఐటి విద్యలో విజయం సాధించడానికి ప్రతిభ మాత్రమే కాదుబీ పట్టుదల, ధైర్యం, నిరంతర అభ్యాసం, పరిస్థితులకు తగినట్లుగా మారే సామర్థ్యం అవసరం" అని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యాసంస్థ యాజమాన్యం అందించిన సహాయ-సహకారం, అమలు చేసిన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల కరెస్పాండెంట్ సుబ్బారెడ్డి, చైర్పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మరియు గ్రూప్-1 అధికారి బీరం శ్రీకాంత్ రెడ్డి పాల్గొని విద్యార్థులను మరింత ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సుబ్బారెడ్డి మరియు చైర్పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమాల వలన విద్యార్థులు సమస్యలు ఎదుర్కోవడంలో ధైర్యం, సమయ నియంత్రణ, విశ్లేషణ సామర్థ్యం పెంచుకునేలా, ఉన్నత విద్యా లక్ష్యాలను చేరుకోవడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. బీరం శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ విజయం అనేది కేవలం ప్రతిభతో కాదు పట్టుదల, ధైర్యం, నిరంతర కృషి, అనుభవించిన ప్రతి కష్టం దానిని అధిగమించడానికి చేసే ప్రతి ప్రయత్నం,సంకల్ప బలంతో ముందుకు సాగితేనే చేకూరుతుందని ప్రేరణ కలిగించారు. పూర్వ విద్యార్థుల విజయం-స్ఫూర్తి సంతకం చిన్నారుల మనసుల్లో కొత్త కలలు వెలిగించగా, ఉపాధ్యాయులు, యాజమాన్యం అందించిన మద్దతు, ఆధునిక సౌకర్యాల వలన విద్యార్థులు ఉన్నత విద్యా శిఖరాల వైపు ప్రేరేపితమయ్యారని ప్రతి ఒక్కరు అభిప్రాయపడ్డారు.

నిబద్ధతకు ప్రతిరూపం మాజీ ప్రధాని వాజ్ పేయి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: నిబద్ధతకు ప్రతిరూపం మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజపేయి అని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్, బిజెపి మండల ఇన్చార్జి అధ్యక్షులు జానం బాలాజీ లు అన్నారు. గురువారం స్థానిక మూడు రోడ్ల కూడలి నందు వాజే పేయి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, రాజకీయాలతో అందరి మన్ననలు పొందిన ఏకైక ప్రధాని వాజ్పేయి అన్నారు. సిద్ధాంతాలకు కట్టుబడి ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు జయచంద్ర నాయుడు, బిజెపి కిషన్ మోర్చా సీనియర్ నాయకులు కృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు చెంచర్ల ఆంజనేయులు, మండల కన్వీనర్ లక్కీ శశిధర్, గురుస్వామి రమణ, రామాంజనేయులు, గౌరీ అబ్బాస్ అలీ ఖాన్, శంకరప్ప, రామచంద్ర, విహెచ్పి నాయకులు విశ్వనాథ్ రాయల్, మైనార్టీ నాయకులు సయ్యద్ మసూద్, తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్‌గా డి.శోభ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: లక్కిరెడ్డిపల్లి సబ్ఇన్స్పెక్టర్‌గా డి.శోభ గురువారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ శోభా మాట్లాడుతూ ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ చట్ట వ్యవస్థలను మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. నేరాల నియంత్రణ, ప్రజలతో సమన్వయం పెంచుతూ పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ పోలీసు సిబ్బంది ఎస్ఐ శోభ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

సిఐని కలసిన రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: లక్కిరెడ్డిపల్లె నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సిఐ కృష్ణంరాజు నాయక్‌ను లక్కిరెడ్డిపల్లె పోలీస్ స్టేషన్‌లో రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రగొళ్ల రెడ్డయ్య యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేశారు. టిడిపి నాయకులతో కలిసి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ టిడిపి మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఆరిఫ్, హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి,, నసరుద్దీన్, అశోక్, వైస్ వెంకటరమణ, వేడుక శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - గుర్రంకొండ : క్రిస్మస్ సందర్భంగా గుర్రంకొండ లోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న పీటర్ రాక్ చర్చ్ వీధి దీపాలతో ముస్తాబై చేశారు క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. పోప్ మాట్లాడుతూ యేసు ప్రభువు యొక్క సందేశాన్ని భక్తులకు తెలియజేశారు మంచి చెడులు చిన్నపిల్లలు అప్పుడు నుంచే అలవాటు చేసుకోవాలన్నారు. సమాజంలో గౌరవాన్ని పెంపొందించుకోవాలన్నారు మనిషి యొక్క అలవాటు విధానంతోనే గౌరవం నీతి నిజాయితీ పెరుగుతుందన్నారు పెద్దలపట్ల సమాజం పట్ల చిన్న పిల్లల పట్ల ఎలా వ్యవహరించాలి తెలియజేశారు.తమకు తోచిన దానధర్మాలను చేయాలన్నారు.

ముద్దనూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-ముద్దనూరు : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలం లోని అన్ని చర్చిల్లో క్రైస్తవులు అంగరంగ వైభవంగావేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని స్థానిక ఎల్ ఎమ్ కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ డ్యానియేల్ వినయ్ కుమార్ క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను క్రైస్తవులకు తెలియజేశారు.చిన్నారులు,మహిళలు,ఆట పాటలు,నృత్యాలతో అలరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.క్రికెట్,బాల్ బ్యాడ్మింటన్,కబడ్డీ, రన్నింగ్,మ్యూజికల్ చైర్స్, లాంగ్ జంప్,స్కిప్పింగ్, మొదలైనఆటల పోటీలు నిర్వహించారు.ఆట, పాటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.మండల నాయకులు డాక్టర్ కటికరెడ్డి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చర్చిలకు కేక్ వితరణ చేశారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏసుదాస్, యాకోబు,సువార్త, చంద్ర,కిరణ్, చిన్నారులు,యూత్,మహిళలు పాల్గొన్నారు.

పెద్దమండ్యం ఎస్సైగా శ్రావణి

విశాలాంధ్ర- పెద్దమండ్యం : పెద్దమండ్యం ఎస్సైగా శ్రావణి గురువారం బాధ్యత స్వీకరించారు, గతంలో ఆమె కురంలకోట మండలం ముదివేడు లో ట్రైనింగ్ ఎస్సైగా బాధ్యతలు నిర్వహించి అన్నమయ్య జిల్లా రాయచోటి నుంచి బదిలీపై పెద్దమండెం ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు, ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు బదిలీపై అన్నమయ్య జిల్లా రాయచోటి డిసిఆర్ బీ బదిలీ అయ్యారు, ఈ సందర్భంగా ఎస్సై శ్రావణి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించడం, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె చెప్పారు.

28న మాధవి హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం



విశాలాంధ్ర- పీలేరు : మాధవి హాస్పిటల్ వారి నిర్వహించే ఉచిత వైద్య శిబిరలో ముఖ్యంగా పిల్లలు లేని దంపతులకుప్రత్యేకంగా ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మాధవి హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ఏ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతు 28న ఆదివారం పీలేరు మండలం తలపల పంచాయతీ ఆఫీసు నందు ఉచిత వైద్య శిబిరంనిర్వహించడం జరుగుతుందని తెలిపారు పిల్లలు లేని దంపతులకు, గర్భాశయ సమస్యలు అనగా ఎక్కువగా రక్తస్రావం తెల్లబట్ట ఇరిగులర్ పిరియడ్స్ అండాశయంలో గడ్డలు ట్యూబ్స్‌లో సమస్యలకు ఉచితంగా చూడబడతయాని తెలిపారు. ఈ అవకాశాన్ని పిల్లలు లేని దంపతులు ప్రతి ఒక్కరు సద్వినియోగపరచవలసిందిగా తెలిపారు. పీలేరులో మాధవి హాస్పిటల్‌లో డాక్టర్ ఏ మాధవి పిల్లలు లేని దంపతులకు ప్రత్యేకంగా చూడబడునని తెలిపారు. అంతే కాకుండా పీలేరు మాధవి హాస్పిటల్ నందు మొట్టమొదటిసారిగా అత్యాధునిక అందుబాటులో కలదని తెలిపారు.

విద్యుత్ ఘాతంతో విద్యార్థినికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లె : విద్యుత్ ఘాతం తో విద్యార్థిని తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన గురువారంమదనపల్లె మండలం జరిగింది. విద్యార్థిని కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మండలంలోని జగన్ కాలనీలో నివాసముంటున్న ఆనంద, శ్రావణి దంపతుల కుమార్తె రెడ్డి ప్రసన్న (10) 4వ తరగతి చదువుతోంది. అదే వీధిలో ఉంటున్న నిర్మలమ్మ ఇంటిపై తోటి పిల్లలతో కలిసి ఆడుకునేందుకు వెళ్లింది. ఆ సమయంలో మిద్దె పై వేలాడుతున్న11కేవి విద్యుత్ వైర్లు రెడ్డి ప్రసన్నకు తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై తీవ్రంగా గాయపడింది. తల్లిదండ్రులు వెంటనే బాలికను స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. బాలిక పరిస్థితి విషమించడంతో వెంటనే తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. ఈ మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మదనపల్లె మండలంలో వరుస విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నా విద్యుత్ ఉన్నతాధికారులు మీనమేశాలను లెక్కిస్తున్నారని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

లోక రక్షకుడు ఏసుక్రీస్తు..ఎమ్మెల్యే శుభాకాంక్షలు

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె పట్టణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మదనపల్లె ప్రధాన చర్చి అయిన సిఎస్ఐ జెసిఎం చర్చిని అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. క్రిస్మస్ పర్వదినం ఉట్టిపడేలా డెకరేషన్లు చేశారు. విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా ఆలయాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 8:30 గంటలకు క్రిస్మస్ ప్రత్యేక ఆరాధనతో చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఆనంద రావు ప్రార్థనను ప్రారంభించారు. ఈ సందర్భంగా డేవిడ్ సంజయ్ కొయర్ బృందం ఆలపించిన ప్రత్యేక క్రిస్మస్ గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. లోక రక్షకుడు ఏసుక్రీస్తు అని, ఈ లోకాన్ని రక్షించడానికి, ప్రేమ, సంతోషం, సమాధానం, స్నేహం, సౌభ్రాతృత్వం, దయ, కరుణ వంటి సుగుణాలను పంచడానికి ఏసుక్రీస్తు మానవావతారంలో ఈ లోకంలో జన్మించాడని పాస్టర్ ఆనందరావు తన ప్రసంగంలో తెలిపారు. ఈ క్రిస్మస్ పర్వదినాన ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన బాటలో పయనించి అందరి క్షేమం కోసం ప్రార్థనలు చేయాలని, ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా ఆకాంక్షించాలని కోరారు. యేసు పుట్టక మర్మాన్ని గుర్తెరిగి సన్మార్గంలో పయనించినపుడే నిజమైన క్రిస్మస్ మన జీవితాల్లో జరిగినట్లని తెలియజేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ భాష ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవత్వంలో ఉన్న పేదలకు పక్కా ఇల్లు మంజూరు చేస్తామని, స్మశాన వాటికకు దారిని కల్పిస్తామని, ఎలాంటి అవసర తలు ఉన్న వాటిని నెరవేర్చుతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ లోకాన్ని రక్షించేందుకు యేసుక్రీస్తు వచ్చాడని, తాను కూడా క్రైస్తవ పాఠశాలలో చదువుకొని మంచి క్రమశిక్షణతో ఈ స్థాయికి వచ్చానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ సెక్రెటరీ ఆనందరావు, ట్రెజరర్ భక్తవత్సలం, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

పలు ప్రార్థనా మందిరాల్లో క్రిస్మస్ వేడుకలు

మదనపల్లె పట్టణంలోని పలు ప్రార్థన మందిరాల్లో రూరల్ మండల పరిధిలోని ప్రధాన చర్చిలు

ప్రార్థనా మందిరాల్లో క్రిస్మస్ పండుగను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు పలు చర్చిలను ఎమ్మెల్యే, నాయకులు సందర్శించి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

సాలెవాండ్లపల్లిలో తీరిన తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: సాలె వాండ్లపల్లి త్రాగునీటి సమస్య తీరినట్లు సర్పంచ్ శివ తెలిపాదు. మండలంలోని రంగసముద్రం పంచాయతీ సాలెవాండ్లపల్లి గ్రామంలో త్రాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో సర్పంచ్ పంచాయతీ నిధులతో కొత్త బోరుని త్రవ్వడంతో నీరు పుష్కలంగా వద్దాయి. గురువారం నూతన బోరుకు మోటారు పైపులు అమర్చడంతో నీరు సమృద్ధిగా వస్తున్నాయి. దీంతో గ్రామంలో తాగు నీటి సమస్య తగ్గిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ డబ్ల్యు ఎస్ మెకానిక్ చంద్ర, గ్రామస్తులు మంజునాథ, చందు తదితరులున్నారు.

ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: స్థానిక పి టి ఎం గ్రామంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్ పెయ్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాని ఉంచి పూల మాలలు వేసి ఆయన సేవలను నెమరు వేసుకున్నారు. బిజెపి సీనియర్ నాయకుడుమల్లెం శివప్ప, రెడ్డప్ప, రామకృష్ణ, సదా శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోయకొండమ్మ ప్రత్యేక పూజలు

టీడీపీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు

విశాలాంధ్ర-సుండుపల్లె : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ఎదురుగా ఉన్న జగనన్న కాలనీలో నూతనంగా వెలిసిన బోయకొండమ్మ తల్లికి టీడీపీ మండల అధ్యక్షుడు సభ్యుడి రమేష్నా టీడీపీ మండల అధ్యక్షుడు సభ్యుడి రమేష్ నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి దంపతులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగ ణంలో లైటులను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సిసి రోడ్ల సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు.

ద్వేషించే వారిని సైతం ప్రేమించాలి - మానవాళికి ఏసుక్రీస్తు సందేశం



విశాలాంధ్ర-సుండుపల్లె : మండలంలోని బెతనీయ, రెహబోతు,మండల వ్యాప్తంగా ఉన్న ప్రార్థన మందిరాలలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను నంగా జరుపుకున్నారు.క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ,సోదర భావం,త్యాగం వంటి విలువలను సమాజానికి సంఘ సేవకులు గుర్తు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించడానికి ఏసుప్రభు జన్మించారని,ద్వేషించే వారిని కూడా ప్రేమించేలా ఏసుప్రభు చేశారన్నారు.

30 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా డీఎఫ్ఓ ఆర్. జగన్నాథ్ సింగ్ ఆదేశాల మేరకు, మదనపల్లి సబ్ డీఎఫ్ఓ ఎస్. శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాయవరం సెక్షన్ వనరాచపల్లి బీట్ పరిధిలోని కంపార్ట్‌మెంట్ నెం.828 తాటిమాను పెంట అటవి ప్రాంతంలో అధికారులు కూంబింగ్ నిర్వహించారు. గురువారం రాత్రి సమయంలో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం కనిపించగా, వాహనంలో ఉన్న ఇద్దరు నిందితులు అటవీ అధికారులను చూసి పారిపోయారు.వాహనం తనిఖీ చేయగా 30 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు, వాటి బరువు 1205.50 కిలోలు, ఎర్రచందనం దుంగల విలువ రూ.11,82,620 కాగా, వాహనం విలువ రూ.4 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.ఈ దాడుల్లో రాయవరం డీవైఆర్ఓ ఎస్. రమేష్ బాబు, సానిపాయ స్ట్రైక్ ఫోర్స్ సిబ్బంది, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారని సానిపాయ రేంజ్ అధికారి వై.సి. రెడ్డి తెలిపారు.

5 మంది జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర-ముద్దనూరు : మండలం లోని కొత్తపల్లె గ్రామ సమీపంలో గురువారం ఐదు మంది జూదం ఆడుతుండగా అదుపు లోకి తీసుకొని వారి వద్ద రూ.4,100 నగదు 52 పేక ముక్కలు స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు.ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగ ఉంచుతామని తెలిపారు.

జగన్‌ను కలిసిన పిఆర్

విశాలాంధ్ర -ఎర్రగుంట్ల: వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం శాసనమండలి సభ్యులు, జమ్మలమడుగు వైసిపి బాధ్యులు పొన్నపురెడ్డి రామ సుబ్బారెడ్డి కలిశారు. క్రిస్మస్ పర్వదిన నేపథ్యంలో వైఎస్ జగన్ పులివెందులలో ఉన్న విషయం విధితమే. కాగా రామ సుబ్బారెడ్డి పులివెందుల చేరుకొని జ్వరంతో బాధపడుతున్న జగన్ ను పరామర్శించారు. అలాగే క్రిస్మస్ శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఆ సమయంలో రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి కూడా అక్కడే ఉన్నారు. ఇది ఇలా ఉండగా జమ్మలమడుగు నియోజకవర్గ క్రైస్తవ సోదరి, సోదరీమణులకు పిఆర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు దీవెనలు అందరికీ లభిస్తాయని పి ఆర్ ఆకాంక్షించారు.

అన్నదానానికి లక్ష ఎనిమిది వేలు విరాళాలు

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో భక్తులు ప్రతినిత్యం బ్రహ్మంగారిని దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల ప్రాంతాల నుండి భక్తులు బ్రహ్మంగారు గోవింద మాంబ దర్శించుకునేందుకు అధికంగా వచ్చే భక్తులకు కుల మతాలకు అతీతంగా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఎంతో గరాకారమని అందులో భాగంగానే శాశ్వత నిత్యాన్నదానానికి విరాళాలు లక్ష 8 వేల రూపాయలను నెల్లూరు జిల్లా వాస్తవ్యులు గుమ్మినేని రామకృష్ణ వారి ధర్మపత్ని రమాదేవి లు బ్రహ్మంగారి నిత్యానందనానికి తన తండ్రి గుమ్మినేని ముని కృష్ణయ్య వీరి ధర్మపత్తిని కీర్తిశేషులు అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం వీరి కుమారులు నెల్లూరు జిల్లా ఆత్మకూరు వాస్తవులు రామకృష్ణయ్య రామాదేవి దేవస్థానం సిబ్బందికి విరాళాలు అందజేశారు వీరికి ఆలయ మర్యాదలతో ఆలయం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సన్మానించి బ్రహ్మంగారి ఆలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు చేపట్టి తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులతో అందజేశారు వారికి పూలమాలతో సాలవులతో సత్కరించి బ్రహ్మంగారి చిత్రపటాన్ని అందజేశారు ఈ కార్యక్రమం ఆలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

సిపిఐ శతాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర-వేంపల్లి: సిపిఐ వంద వసంతాల ఉత్సవాల సందర్భంగా లక్షలాది మందితో భారీ ప్రదర్శన బహిరంగ సభ 2026 జనవరి 18 ఖమ్మం లో జరగనున్నాయని, వీటిని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి బి వెంకట రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమ కాలం 1925 నుండి సిపిఐ అనేక ఉద్యమాలలో కీలకపాత్ర పోషించిందన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను ఉదృతం చేస్తూ మరోవైపు ఆర్థిక అంశాల విషయంలో కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నదని విమర్శించారు. మోడీ ఎన్డీఏ పరిపాలన కాలంలో ఒక్క కొత్త ప్రభుత్వ రంగ పరిశ్రమ ఏర్పాటు లేదని, ఇప్పటికి 26 ప్రభుత్వ రంగ పరిశ్రమలను కారు చౌకగా అమ్మేశారని దుయ్యబట్టారు. 2026 జనవరి 18న జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు ఖమ్మం కు తరలి వెళ్లేందుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బత్తల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

భూపేష్ రెడ్డి నియామకంపై హర్షం

విశాలాంధ్ర-వేంపల్లి: కడప జిల్లా టిడిపి అధ్యక్షుడిగా భూపేస్‌రెడ్డి నియామకంపై వేంపల్లి టిడిపి సీనియర్ నేత డాక్టర్ దేశం వెంకటసుబ్బారెడ్డి హర్షం వ్యక్తంచేశారు. ఆ మేరకు భూపేష్‌రెడ్డిని గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ భూపేస్‌రెడ్డి నేతృత్వంలో జిల్లా, నియోజక, మండలాలల్లో టిడిపి కేడర్ మరింత పటిష్టపరచేందుకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే గ్రామగ్రామాన టిడిపి ఎంతో బలంగా పాతుకుపోయిందన్నారు. రాబోవు అన్ని ఎన్నికలలో భూపేస్‌రెడ్డి ఆధ్వర్యంల టిడిపి తిరుగులేని విజయం సాధిస్తుందన్నారు.

పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శిగా మహ్మద్‌రఫీ

విశాలాంధ్ర-పులివెందుల: కడప జిల్లా పార్లమెంట్ కార్య నిర్వహక కార్యదర్శిగా షేక్ మహమ్మద్ రఫీ నియమితులయ్యారు. పార్టీకి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు తెలుగుదేశం కేంద్ర కార్యాలయం నుండి పదవులు ప్రకటించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి కృషి వల్ల తనకు పదవి ఇచ్చారన్నారు. రఫి నియామకం పట్ల పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ,ఐటీ శాఖ మంత్రి లోకేష్, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి, జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డిలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో తనకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తూ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానన్నారు.

ఊడవగండ్ల వాసికి వైవియూ డాక్టరేట్

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం ఊడవగండ్ల గ్రామానికి చెందిన సిరిగిరెడ్డి రామమోహన రెడ్డికి యోగివేమన యూనివర్సిటీ డాక్టరేట్ (పీహెచ్‌డీ) డిగ్రీని ప్రదానం చేసింది. రసాయన శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.సి. గంగిరెడ్డి పర్యవేక్షణలో "డెవలప్మెంట్ ఆఫ్ గ్రీన్ సింథటిక్ మెథడాలజీ అండ్ ఆప్టో-లక్ట్రానిక్ ప్రాపర్టీస్" అంశంపై ఆయన పరిశోధన నిర్వహించారు. పర్యావరణ హిత పరిశోధనలపై ఆరు పత్రాలు ప్రతిష్ఠాత్మక జర్నళ్లలో ప్రచురించడమూ విశేషం. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా ఓబుళవారిపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న ఆయన విజయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: పదవులు శాశ్వతం కాదు.. మనం చేసే పనులే శాశ్వతం" అనే నినాదంతో మైదుకూరు నియోజకవర్గ రూపురేఖలను మార్చేందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శరవేగంగా అడుగులు వేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు.

డి. అగ్రహారంలో అభివృద్ధి పరుగులు:

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, బ్రహ్మంగారిమఠం మండలంలోని డి. అగ్రహారం గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటు పనులు గురువారం అత్యంత వేగంగా ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో స్మశానాల దుస్థితిని చూసి చలించిన పుట్టా సుధాకర్ యాదవ్, అధికారంలోకి రాగానే వాటి రూపురేఖలు మారుస్తానని మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం, అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే క్షేత్రస్థాయిలో పనులను పరుగులు పెట్టిస్తున్నారు.

నేతల పర్యవేక్షణ

ఈ పనులను కడప పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి స్వయంగా పర్యవేక్షించి, పనులను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల కష్టాలను తీర్చడమే లక్ష్యంగా నాయకులంతా సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మాజీ అధ్యక్షులు మాలెపాటి సుబ్బారావు సూచనలతో పనులు వేగంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నియోజకవర్గవ్యాప్తంగా స్మశాన వాటికల ఆధునీకరణ చేపడుతుండటంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "పుట్టా అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే పుట్టా" అనే నినాదం నేడు నియోజకవర్గంలో మారుమోగుతోందని స్థానికులు కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే చేస్తున్న ఈ కృషిపై సర్వత్రా ప్రశంసలు అందుతున్నాయి. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు రామచంద్ర, రామకృష్ణ, ఓబయ్య, గంగన్న మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూపం వాజ్‌పేయి

విశాలాంధ్ర-పులివెందుల: భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూపమని బిజెపి నాయకుడు కేతిరెడ్డి తిరుపాల్రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి గారి విగ్రహాన్ని అమరావతిలో ప్రతిష్టించడం గౌరవప్రదమైన ఘట్టమన్నారు. రాజకీయాల్లో సంయమనం, మాటల్లో మర్యాద, పాలనలో దూరదృష్టి అనే విలువలను ప్రజాజీవితానికి పరిచయం చేసిన నేత వాజ్పేయి అని కీర్తించారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా దేశవ్యాప్తంగా గౌరవం పొందిన అరుదైన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. జాతీయ ఐక్యత, శాంతి, అభివృద్ధి లక్ష్యాలతో ఆయన చేసిన సేవలు భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, అమరావతిలో ఆయన విగ్రహ ప్రతిష్ఠ భవిష్యత్ తరాలకు ప్రజాసేవా స్ఫూర్తిని అందించే ప్రేరణగా నిలుస్తుందని వెల్లడించారు. పులివెందుల పట్టణంలో కూడా వాజ్పేయి విగ్రహాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తామన్నారు. ఇదే విషయమై తమ పార్టీ సీనియర్ నాయకులు వంగల శశిభూషణ్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్ ల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇదివరకే ఈ విషయాన్ని టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి కూడా కడప నగరంలో జరిగిన ఒక సమావేశంలో వాజ్పేయి విగ్రహాన్ని నెలకొల్పే విషయమై ప్రస్తావించారన్నారు. కూటమి నేతల అందరము కలిసి వాజ్పేయి విగ్రహాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అనిల్ కుమార్, వాజ్పేయ్. తరుణ్. అజయ్. టోపిభాషాలు పాల్గొన్నారు.

శ్రీ సౌమ్యనాథ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ-నందలూరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సౌమ్యనాథ స్వామి ని రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప జిల్లా అన్నమయ్య అథారిటీ అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి లు గురువారం నాడు దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో ముక్కా వరలక్ష్మి 108 ప్రదక్షణలు తిరగడం జరిగినది. ఆలయ విశిష్టతను పూజారి వివరించడం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయసాగర్ వారిని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మోడపోతుల రాము,చక్రాల సాయినాథ్, వంశీ,కొట్టే శ్రీహరి, గురువి గారి వాసు ఉప్పు శెట్టి సుధీర్,గంగాధర్, గుండు సురేష్, జయ చంద్రారెడ్డి,అరుణ్ ,సుబ్బ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి:సిపిఐ

విశాలాంధ్ర-చిట్వేల్: రాజంపేట జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని సీనియర్ నాయకులు మలిశెట్టి రాహుల్, ప్రభుత్వాన్ని కోరారు.,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారు పరిపాలన సౌలభ్యం కోసం రాజంపేటను అనుకూలమైన ప్రాంతంగా భావించి 120 సంవత్సరాల క్రితమే సబ్ కలెక్టర్ ఆఫీసును ఏర్పాటు చేశారన్నారు. అక్కడ నుంచి పాలన సాగించారు తర్వాత స్వతంత్రం తరువాత అప్పటి ప్రభుత్వాలు నియోజకవర్గ కేంద్రంగా రాజంపేట ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం తర్వాత రాజంపేట తాలూకాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండేవని రాజంపేట, రైల్వే కోడూరు, చిట్వేలి, సమితులుగా కొనసాగి కడప జిల్లా పరిషత్ లో రాజంపేట తాలూకా నుండి ముగ్గురు సమితి ప్రెసిడెంట్లు ప్రాతినిథ్యం,వహించిన ఘనత రాజంపేటకు ఉందన్నారు. రాజంపేట రెవెన్యూ డివిజన్లో బద్వేలు కూడా కొంతకాలం క్రితం వరకు కొనసాగిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ప్రభుత్వం వీటి ని పరిశీలించి పరిపాలన సౌలభ్యం అలాగే అధిక ప్రజానీకం కోరిక మేరకు రాజంపేట ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్గం ఏకగ్రీవ తీర్మానం చేసి రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని రాహుల్ కోరారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు:ఎస్సై

విశాలాంధ్ర-చిట్వేల్ :మద్యం సేవించి వాహనాలు నడిపితే మూల్యం చెల్లించుకోక తప్పదని చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు జాగ్రత్త పడకపోతే పిల్లల తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన అవసరం అన్నారు. విచ్చలవిడిగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కొరడా గోలుస్తామన్నారు. చట్టాలపై ప్రజలకు అవగాహన వచ్చినప్పుడే ప్రజల్లో ఉండే అనుమానాలు తొలగిపోతాయన్నారు. చిన్నపిల్లలకు సరదాగా మీరు బైకు ఇచ్చి బయటికి పంపిస్తే ఆ తప్పు తల్లిదండ్రుల పై పడుతుందని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. అధిక లోడు వేసుకుని ఆటోలో మించిన ప్యాసింజర్లతో ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. మీకు తోచినట్టుగా ఆటో డ్రైవర్లు ఆటో యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలను స్కూలుకు తీసుకువచ్చే సమయంలో ఆటోలో ఎంతమంది కూర్చోవాలని అంతవరకే ఉండాలే తప్ప పిల్లలను కుక్కి 20 మందికి పైగా ఎక్కించడం ప్రమాదకరమని ఆటో వారికి హెచ్చరించారు. ఒక ప్రమాదం కుటుంబాలను వేధిస్తుందని గుర్తు చేశారు. పేకాట, పబ్లిక్ ప్రదేశాలలో మద్యం ,సేవించుట ప్రశాంతమైన గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడం. గంజాయి, సరఫరా కోడిపందాలు, ఎర్రచందనం అక్రమ రవాణా, వంటి వాటిపై ప్రత్యేక చొరవతో పోలీసులు ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల మేరకు డేగ కన్నుతో పోలీసులు చూస్తూ ఉంటారని గుర్తు చేశారు. ప్రశాంతమైన పల్లె వాతావరణం ఎలాంటి అలుజడలకు గురికాకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. పాత బస్టాండ్ లో దుకాణదారులు వారి వారి హద్దుల్లో దుకాణాలు ఉంచుకోవాలని ఇష్టం వచ్చినట్లు రోడ్డుపైకి వచ్చి దుకాణాలు పెట్టడం ద్వారా ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందికరంగా మారితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సర్వేపల్లిలో ఆర్డీఎస్ఎస్ పనులు: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరులోని ఆర్ అండ్ బీ అతిథిగృహంలో ఎస్ఈ రాఘువేంద్రంతో కలిసి ఈఈ, డీఈ, ఏడీ, ఏఈలతో ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ63 ఫీడర్ల పరిధిలో రూ.108 కోట్లతో పనులు చేపట్టినట్లునిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచన చేశారు.11 ఫీడర్ల పరిధిలోపనులుపూర్తయినట్లు, 19 ఫీడర్ల పరిధిలో పనులు ప్రారంభం కాలేదని, మిగిలిన ఫీడర్ల పరిధిలో వివిధ దశల్లో పనులు జరుగుతున్నట్లు అధికారులు ఆయనకు వెల్లడి చారు. అదనపు సిబ్బందిని సమీకరించుకుని నిర్దేశిత సమయంలో పనులన్నీ పూర్తి చేయాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రపంచ శాంతికి ఏసుక్రీస్తు బోధనలు అవసరం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రపంచ శాంతికి ఏసుక్రీస్తు బోధనలు ఎంతైనా అవసరమని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లి లో ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడని ,ఇటువంటి పరిస్థితుల్లో ఏసుక్రీస్తు బోధనలు, ఆయన జీవన విధానము ఆధునిక మానవునికి ప్రశాంతిని కలిగిస్తాయని అన్నారు.ఏసుక్రీస్తు బోధించిన బోధనలు సార్వకాలినం, సార్వజనీయం ,సార్వ ప్రాంతీయం అన్నారు . క్షమ, ప్రేమ ,కరుణ, సేవ అనే ఆయన బోధనలు అందరికీ ఆదర్శం ,అనుసరణీయం ,మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం ,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథరెడ్డి , ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్న కోట్ల నాగరాజు ,ఐచర్‌రమణ,నామా వినయ్, బద్రీనాథ్ ,వేమా రాజా, రాఘవయ్య పాల్గొన్నారు.

నిసార్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి సుండుపల్లి రోడ్డులో ఉన్న టిడిపి కార్యాలయంలో మాజీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి శ్రీ వతన్ నిసార్ గారిని ఘనంగా సత్కరించారు. 24 వ తేదీ బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి అధికారికంగా వతన్ నిసార్ కి రాజంపేట పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ గా ఆదేశాలందాయి, ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు టిడిపి కార్యకర్తలు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి అలాగే సోదరులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో అనేక విశిష్ట సేవలు అందిస్తూ ఒకే పార్టీకి కట్టుబడి నిబద్ధతతో పనిచేసినందుకు ఈ పదవిని ప్రధానం చేశారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమానికి అబ్బవరం మాజీ సర్పంచ్ రవీంద్ర నాయుడు , వీరభద్ర స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ ఎద్దుల ప్రసాద్ మాసాపేట టిడిపి నాయకులు తరుగు నాగరాజా ఘనంగా సత్కరించారు, ఇందులో భట్టు వీధి టిడిపి నాయకులు సద్దాం హుస్సేన్, మహమ్మద్ అలీ, యాకూబ్, ఇలియాస్, ఫ్రూట్ మండి అన్వర్ భాష , ఖాదర్ వలీ తదితరులు పాల్గొని పూలమాలలతో సత్కరించారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జగన్

విశాలాంధ్ర-పులివెందుల:: స్థానిక సిఎస్ఐ చర్చిలో రైట్స్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను వైసీపీ అధినేత వైయస్ జగన్ గురువారం ఆవిష్కరించారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెవరెండ్, సిఎస్ఐ టౌన్ చర్చి పాస్టర్ థామస్, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ ప్రకాష్ రెడ్డి, దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి వైయస్ విజయమ్మ, రైట్స్ డైరెక్టర్ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పర్యటన విజయవంతం

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి అధినేత జగన్ మూడు రోజుల పర్యటన విజయవంతంగా ముగిసింది. కడప జిల్లా పర్యటన నేపథ్యంలో ఆయన ఈ నెల 23వ తేదీన పులివెందులకు విచ్చేశారు. తొలిరోజున నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలుసుకున్నారు. వివిధ అంశాలపై చర్చించారు. బుధవారం వేంపల్లి మండలం ఇడుపులపాయ వెళ్లాల్సి ఉండగా జ్వరం రావడంతో వైద్యుల సలహా మేరకు పర్యటన రద్దు చేసుకున్నారు. ఇక గురువారం ఆయన స్థానిక సిఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన బెంగళూరు వెళ్లారు.

క్రిస్మస్ వేడుకలలో జగన్

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి అధినేత వైఎస్ జగన్ పులివెందుల సిఎస్ఐ చర్చిలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. పులివెందులలోని తన నివాసం నుంచి ఆయన నేరుగా సీఎస్ఐ చర్చికి చేరుకుని కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ ప్రార్థనలలో జగన్ తల్లి వైఎస్ విజయమ్మ, సతీమణి భారతి రెడ్డి, వైఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బుధవారం జ్వరంతో బాధపడ్డ ఆయన ఇవాళ కోలుకున్నారు. క్రిస్మస్ వేడుకల అనంతరం ఆయన బెంగుళూరు వెళ్లారు.

శిల్పారామంలో క్రిస్మస్ సందడి

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని శిల్పారామంలో క్రిస్మస్ సందడి కనిపించింది. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని పరిపాలనాధికారి విశ్వనాథరెడ్డి పర్యవేక్షణలో బిఆర్ డ్యాన్స్ అకాడమీ డ్యాన్స్‌మాస్టర్ ఉమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా గంప కింద కోడి,, బావ బంగారం, వర్ష రూపం, బుట్ట బొమ్మ బుట్ట బొమ్మ, సిరివెన్నెల, రాను బొంబాయికి రాను ,తదితెర పాటలకు చిన్నారుల నృత్యాలు ప్రేక్షకులను రంజింపచేశాయి. క్రిస్మస్ పండుగ సెలవు కావడంతో శిల్పారామం సందర్శకులతో కిక్కిరిసింది. కార్యక్రమంలో ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బారావు సిబ్బంది పాల్గొన్నారు.

క్రిస్టమస్ ప్రేమ కరుణ ఆనందం

పల్లెల్లో పండుగ వాతావరణం
ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని ప్రతి గ్రామంలో క్రైస్తవ సోదరులు క్రిస్టమస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. క్రిస్టమస్ ప్రేమ కరుణ శాంతి ఆనందం తో కుటుంబ సభ్యులు తో కలిసి పండుగను ఘనంగా నిర్ణయించుకొని కొత్త బట్టలు ధరించి రాత్రి 12 గంటలకు బాల యేసు జన్మించాలని తన పవిత్రమైన శాంతి కరుణ ఆనందం కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చర్చిలలో కేక్ కట్ చేసుకుని ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు వాడవాడల్లో చర్చిలన్నీ ముస్తాబై విద్యుత్ కాంతులతో వెలుగులు నింపారు మండల కేంద్రంలోనిపరిధిలోని స్థానిక ఆర్.సి.యం చర్చి విద్యుత్ అలంకరణలతో ముస్తాబై విద్యుత్ కాంతులతో వెలిగి పోతున్నాయి విచారణ గురువులు పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలతో ఆ గ్రామమంతా మార్మోగాయి కొన్ని గ్రామాలలో గ్రామోత్సవం కార్యక్రమాలను అంగరంగ వైభవంగా డప్పులతో డీజే లతో గ్రామాలలో ఊరేగింపు కార్యక్రమం క్రైస్తవ సోదరులు ఇల్లను చర్చిగా ఆనందంగా అలంకారణలో మార్చుకున్నారు క్రిస్టమస్ ఏడాది ఒక్కసారి మాత్రమే వస్తుందని కాబట్టి ప్రేమ శాంతి సుఖసంతోషాలతో ప్రజలు ఉండాలని క్రిస్టమస్ యొక్క ముఖ్య ఉద్దేశమని పలుకులు పెద్దలు విచారణ గురువులు బోధనలో తెలియజేసి బంధుమిత్రులతో కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో మనువాదాన్ని ఓడిద్దాం

విశాలాంధ్ర- పీలేరు : మనుస్మృతి మానవాళికి మరణ శాసనం మనిషిని మనిషిగా చూడని మనుధర్మశాస్త్రం మాకు వద్దు అనే నినాదంతో మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో మనుస్మృతి గ్రంథ ప్రతులను మాలమహానాడు కార్యాలయంలో దహనం చేశారు. ఈ సందర్బంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ మనుస్మృతి అంటరానితనం, వర్ణవ్యవస్థకు వ్యతిరేకంగా 1927 డిసెంబర్ 25న "డాక్టర్"బి.ఆర్. అంబేద్కర్ మనుస్మృతి ప్రతుల దహనం చేశారని ఆధునిక మనువాదంలో శాశ్వతంగా ఈ దేశ ప్రజలను వుంచి కుల కట్టుబాట్లను కట్టుదిట్టం చేశారు ప్రస్తుత వ్యవస్థలోని అగ్రకులాలు అణగారిన కులాలను విద్యకు సంపదకు అధికారానికి దూరం చేస్తున్నాయి అగ్రవర్ణాలకు మనుస్మృతి అండగా ఉంది ఈ పరిస్థితిలో దళిత పీడిత కులాల నాయకులు, ప్రజాస్వామిక వాదులు ఆధునిక మనువాదాన్ని సామ్రాజ్యవాద శక్తుల్ని ఓడించడానికి బలమైన ఉద్యమ నిర్మాణానికి సన్నద్ధం కావాలని కుల వ్యవస్థను,మనువాదాన్ని అంతం చేయకుండా పీడిత ప్రజలకు రాజ్యాధికారం సాధించుకోవడం అసాధ్యమన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులుదుబ్బా శ్రీకాంత్,మాలమహానాడు పీలేరు మండల ప్రధాన కార్యదర్శి జెట్టి రాజశేఖర్,కార్యదర్శి మద్దెల బాల గంగాధర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తూరు చిరంజీవి, ప్రచార కార్యదర్శి తుమ్మల రవి కుమార్, సహాయ కార్యదర్శి అర్పింటి రెడప్ప,తదితరులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ పాణ్యం సుబ్బరాయుడు మృతికి పలువురు సంతాపం

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మాజీ కౌన్సి లర్, మాజీ తొగటవీర సంక్షేమ సంఘం అధ్యక్షులు పాణ్యం సుబ్బరాయుడు అనారోగ్య కారణాలతో మరణించిన వార్త తెలుసుకొని వారి స్వగృహం నందు ఆయన భౌతికయానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టీఎన్టియుసి జిల్లా అధ్యక్షులు చింతకుంట కుతుబుద్దీన్, 33వ వార్డు కౌన్సిలర్ గాజుల శివ జ్యోతి, మాజీ కౌన్సిలర్ ఖలీల్, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, 33వ వార్డు నాయకులు అచ్చుకట్ల హుస్సేన్ సాహెబ్, పాలగిరి బాబా జహీరు ద్దీన్ లు నివాళులు అర్పించారు.

అటల్-మోదీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో ఎమ్మెల్యే ఆది

విశాలాంధ్ర -ఎర్రగుంట్ల : అమరావతిలో గురువారం నిర్వహించిన అటల్ -మోదీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో జమ్మలమడుగు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సి ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు. అక్కడే ఏర్పాటు చేసిన అటల్ స్మృతి వనం, వాజ్పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర మంత్రి సత్య కుమార్ తదితరులతో కలిసిఎమ్మెల్యే ఆది పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బంగారు రెడ్డి



విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: క్రిస్మస్ పండుగ సందర్భంగా పొద్దుటూరు నియోజక వర్గంలోని పలు చోట్ల ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి మరియు ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్ మరియు ప్రొద్దుటూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యూత్ విభాగం అధ్యక్షుడు గురునాథ్ రెడ్డి, సోముల వారిపల్లె పంచాయతీ సర్పంచ్ మోపూరి ప్రశాంతి, సోమలవారిపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య యాదవ్ తో పాటు మరికొందరు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యం భరించలేక వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర- మదనపల్లె : ఒంటరి తనం ఆపై అనారోగ్యం భరించలేక వ్యక్తి బలవన్మరణం పొందాడు. ఈ సంఘటన గురువారం మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. తాలూకా ఎస్సై చంద్రమోహన్ కథనం మేరకు.. కోళ్లబైలు గ్రామం, జగన్ కాలనీలో నివాసముంటున్న రామ స్వామి కుమారుడు హరినాథ్(30)కు కొంతకాలంగా తీవ్ర అనారోగ్యం తో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం పలువురు వద్ద అప్పులు చేశాడు. పలు ఆస్పత్రిలలో చికిత్స చేయించినా ఆరోగ్యం కుదుట పడలేదు. దీనికి తోడు అండగా ఉండాల్సిన భార్య వదిలి పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో తీవ్రమనస్థాపానికి గురైన హరినాథ్ జీవితం పై విరక్తి చెంది ఇంట్లోనే ఉరేసుకుని మృతి చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో తాలూకా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైతు బంధు స్వర్గీయ వీరారెడ్డికి ఘన నివాళి మంత్రి ఆనం

కడప : కడప జిల్లా బద్వేలు నాలుగు రోడ్ల కూడలి సెంటర్లో దివంగత మాజీ మంత్రి స్వర్గీయ బిజివేముల వీరారెడ్డి 25 వర్ధంతిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి మాజీ శాసనసభ్యులు కొండ్రెడ్డి విజయమ్మ, బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి,వారి సతీమణి ఆనం లీలా కైవల్యరెడ్డి తదితర ప్రముఖులు, పలువురు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.భారీ గజమాల.. క్రేన్ సహాయంతోవారి విగ్రహానికి ఘన నివాళి అర్పించినాలుగు రోడ్ల కూడలి సెంటర్లో పెద్ద ఎత్తున జోహార్ వీరారెడ్డి అమర్ రహే బిజివేముల అంటూ వీరారెడ్డి అభిమానులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

రెవెన్యూశాఖ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సాయి ప్రసాద్‌కు ఏపీ వీఆర్ఏ జేఏసీ వినతి

విశాలాంధ్ర -అట్లూరు: ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన జరిగిన "మహాధర్నా" కారణంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్. ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్. సిసిఎల్ఏ చీఫ్ సెక్రటరీ జయలక్ష్మి మరియు రెవెన్యూశాఖ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో 24. 12 .2025. వ తేదీన విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నందు మధ్యాహ్నం 3:30 నుండి 7 గంటలు వరకు సుమారు మూడున్నర గంటలు పాటు ఏకధాటిగా అధికారులతో రెవెన్యూ శాఖ మాత్యులు రివ్యూ మీటింగ్ జరిపారు. ఈ సమావేశంలో వీఆర్ఏల సమస్యలతో పాటు వీఆర్వో. సర్వేయర్స్. యొక్క సమస్యలపై కూడా ఉన్నతాధికారుల భేటీలో చర్చ జరిగింది. అనంతరం వీఆర్ఏ జేఏసీ నేతలతో రెవిన్యూ శాఖ మాత్యులు మాట్లాడుతూ అన్ని విషయాల పైన కులం కుశంగా ఉన్నతాధికారుల సమావేశంలో చర్చించామని ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు అన్ని వివరాలు వెల్లడిస్తామని వీఆర్ఏలు అందరూ ధైర్యంగా ఉండాలని ఆయన నేతలకు మనోధైర్యం కల్పించారు. సంక్రాంతి కానుకగా ప్రభుత్వం విఆర్ఎ లకు వరాలు ప్రకటించాల్సిం దేనని ఆయన ముందు జెఎసి నేతలు వాపోయారు,ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం. ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెల్లూరు సురేష్ . రాష్ట్ర కార్యదర్శి %వీ%.అంకయ్య. షేక్ రసూల్. గుంటూరు రవితేజ. తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి :మండల నాయకుల సంతాపం

విశాలాంధ్ర-అట్లూరు: గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన అట్లూరు మండలం కొండూరులో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన దేవి రెడ్డి రాజారెడ్డి కుమారుడు దేవి రెడ్డి శివ గోపాల్ రెడ్డి (32) బుధవారం రాత్రి కడప రిమ్స్ కు తరలించగా మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా వైద్యశాలలో చికిత్స నిమిత్తం ఉండగా అకస్మాత్తుగా గురువారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందాడు. వెంటనే అతని కుటుంబ సభ్యులు కొండూరు గ్రామానికి తరలించి దహన క్రియలు పూర్తి చేశారు. డ్రైవర్ పనిచేసి జీవనం సాగించేవాడు. ఒక గాన ఒక కొడుకు చనిపోవడంతో కుటుంబం రోడ్డున పడ్డారు. అతనికి తల్లి, తండ్రి ఉండడంతో వారిని ఏడుపు చూచి కుటుంబ సభ్యులు, బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాదఛాయలు అమలకున్నాయి. కుటుంబ పెద్ద చనిపోవడంతో తెలుగుదేశం పార్టీ తరఫున కానీ ప్రభుత్వం తరఫున కానీ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు బంధువులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సర్పంచ్ సుధా, పాపుదిప్పు.మల్లికార్జున రెడ్డి, బోవిల్ల.అమర్నాథ్ రెడ్డి, పాలకొండు. రాజగోపాల్ రెడ్డి, కుడమలచిన్నపరెడ్డి, పాలకొల్లు. రామచంద్రారెడ్డి, బోవిల్ల.తిరుపాల్ రెడ్డి, దున్నుతల .రాజగోపాల్ రెడ్డి, దున్నుతల.బాలకృష్ణారెడ్డి, పళ్లెం. వెంకట నర్సారెడ్డి, డి సి, బో విల్ల. రామకృష్ణారెడ్డి ,బోవిల్ల.వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

అనాథ పిల్లలకు జీవనాడిగా టిటిడి ఎస్వీ బాలమందిరం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానముల (టిటిడి) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ వేంకటేశ్వర (ఎస్వీ) బాలమందిరం అనాథ పిల్లల జీవితాల్లో ఆశ, వెలుగులు నింపుతూ ఒక నిజమైన జీవనాడిగా నిలుస్తోంది. విద్య, వసతి, ఆహారం, ఆరోగ్య సంరక్షణతో పాటు సాంస్కృతిక, నైతిక విలువలను అందిస్తూ సమాజంలో ఆదరణకు దూరమైన పిల్లలకు ఒక సురక్షితమైన భవిష్యత్తు దిశను చూపిస్తోంది. 1943లో ఎస్వీ అనాథాశ్రమంగా ప్రారంభమైన ఈ సంస్థ, అనాథ పిల్లలకు కేవలం ఆశ్రయం మాత్రమే కాకుండా సంపూర్ణ జీవన వికాసాన్ని అందించాలనే లక్ష్యంతో 1961లో అప్పటి ప్రధానమంత్రి చాచా జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా ఎస్వీ బాలమందిరంగా నామకరణం చేశారు. 2014లో ఈ ఎస్వీ బాలమందిరాన్ని శ్రీ ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్ పరిధిలోకి టిటిడి తీసుకొచ్చింది.ప్రారంభంలో పరిమిత సంఖ్యలో పిల్లలతో ప్రారంభం2003 నాటికి సంవత్సరానికి 300 మంది, 2005లో 500మంది విద్యను అభ్యసించేలా సీట్ల సంఖ్యను పెంచారు. 2025 - 26 విద్యా సంవత్సరంలో ఎస్వీ బాలమందిరంలో 100 మంది బాలికలు, 143 మంది బాలురు, పదో తరగతి అనంతరం టిటిడి, ఇతర ప్రైవేట్ కళాశాలలో బాలురు 56, బాలికలు 49 టిటిడి సంరక్షణలో విద్యను అభ్యసిస్తున్నారు. ఉచిత విద్య, ఉచిత భోజనం, ఉచిత వసతి, ఉచిత వైద్యం, పూర్తి భద్రతతో పాటు ఉన్నత విద్యకు ఆర్థిక సహకారం అందిస్తూ ఎందరో అనాథ పిల్లల భవిష్యత్తుకు ఎస్వీ బాలమందిరం బలమైన పునాదిగా నిలుస్తోంది.ఎంపిక విధానంహిందూ మతానికి చెందిన 5 ఏళ్లు నిండిన, 10 ఏళ్లలోపు వయసు ఉన్న పిల్లలను మూడు కేటగిరీలుగా ఎంపిక చేస్తారు.ఏ కేటగిరి: తల్లిదండ్రులు లేని పిల్లలకు మొదటి ప్రాధాన్యం కేటగిరి: తల్లి లేదా తండ్రి లేని పిల్లలుసీ కేటగిరి: పేద వర్గాలు, తల్లిదండ్రులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న లేదా మానసిక వైకల్యం, వికలాంగత కలిగిన వారి పిల్లలుటిటిడి జారీ చేసే నోటిఫికేషన్ ఆధారంగా సంరక్షకులు దరఖాస్తు చేసుకుంటే, నిబంధనల ప్రకారం ఎంపిక కమిటీ ద్వారా ఎంపిక జరుగుతుంది.విద్య - వసతులుఎంపికైన పిల్లలను 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు - ఎస్వీ ప్రాథమిక పాఠశాలలో, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు శ్రీ గోవిందరాజ స్వామి ఉన్నత పాఠశాలలో చేర్పిస్తారు. బాలమందిరంలో పిల్లలకు ఉదయం పాలు, టిఫిన్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం అందించబడుతుంది. 10వ తరగతి పూర్తయ్యాక బాలురను ఎస్వీ జూనియర్ కాలేజీలో, బాలికలను ఎస్వీడబ్ల్యూ జూనియర్ కాలేజీలో చేర్పిస్తారు. విద్యార్థులకు స్టేషనరీ, దుస్తులు, కాస్మోటిక్స్ వంటి మౌలిక అవసరాలను టిటిడి ఉచితంగా అందిస్తోంది. విద్య, వసతి, వైద్యం, భద్రత వంటి అన్ని సౌకర్యాలు టిటిడి ఉన్నతాధికారులు, ఎస్వీ బాలమందిరం అధికారుల పర్యవేక్షణలో నిర్వహించబడతాయి.కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యడిసెంబర్ 4, 2025న టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ అధ్యక్షతన జరిగిన శ్రీ ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్ సమావేశంలో, 10వ తరగతిలో 75 శాతం



పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్య అందించాలనే కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ఎస్వీ బాలమందిరంలో చదివిన పలువురు విద్యార్థులు ఎస్.ఎస్.సిలో 600కి 580 పైగా మార్కులు, ఇంటర్మీడియట్‌లో 1000కి 982 మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నారు. మరింత నాణ్యమైన విద్య అందించేందుకు టిటిడి పటిష్ట చర్యలు చేపడుతోంది.ఉన్నత స్థానాల్లో పూర్వ విద్యార్థులు టిటిడి ఎస్వీ బాలమందిరంలో విద్యను అభ్యసించిన ఎందరో విద్యార్థులు ఉన్నత విద్య అనంతరం టిటిడిలో పలు ఉన్నత హోదాల్లోను, ఐటీ రంగంలో, మెడికల్, ప్రభుత్వ ఉద్యోగులు తదితర రంగాల్లో స్థిరపడ్డారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో అవకాశాలుతిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు, శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి ప్రముఖ వేడుకల సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎస్వీ బాలమందిరం విద్యార్థులకు టిటిడి ప్రత్యేక అవకాశాలు కల్పిస్తోంది.అడ్మిషన్లు దరఖాస్తు విధానంఎస్వీ బాలమందిరంలో ఆయా సంవత్సరానికి సంబంధించి ఖాళీగా ఉన్న అడ్మిషన్ల కోసం తెలుగు, ఇంగ్లీషు పత్రికలలో టిటిడి నోటిఫికేషన్ జారీ చేస్తారు . దరఖాస్తుదారులు తెల్ల కాగితంపై వివరాలు రాసి, కింది ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలను జత చేయాలి:జనన తేదీ ధ్రువీకరణ పత్రం, స్టడీ సర్టిఫికేట్, తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రాలు, సంరక్షకుల ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఆరోగ్య ధ్రువీకరణ పత్రం, సంరక్షకుల అఫిడవిట్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యార్థిన సంరక్షకుల ఫోటోలు, సెల్ నంబర్ లతో దరఖాస్తులను ఈ క్రింది చిరునామాకు పంపాలి.చిరునామా.సహాయ కార్యనిర్వహణాధికారి,శ్రీ వేంకటేశ్వర బాలమందిరం, టి.టి.డి, భవానీనగర్, తిరుపతి చిరునామాకు స్వయంగా లేదా పోస్టు ద్వారా అందజేయవచ్చు. ఇతర వివరాలకు 0877-2264613 నంబరులో సంప్రదించవచ్చు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాచమల్లు

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: క్రిస్మస్ పండుగ సందర్భంగా గత 100 సంవత్సరాల పై నుండి వస్తున్న ఆనవాయతి ప్రకారము గురువారం కొత్తపేట గ్రామంలోని గుద్దేటి రామసుబ్బారెడ్డి ఇంటి వద్ద నుండి క్రిస్మస్ ట్రీ ని రామాపురం గ్రామంలో గల చర్చి వద్దకు చర్చి పెద్దలు వచ్చి తీసుకువెళ్లడం జరిగింది. పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు వెలవలి శేఖర్ రెడ్డి, కాకర్ల నాగ శేష రెడ్డి, రంగారెడ్డి, గోన ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కొత్తపేట శ్రీను, పాతకోట బలరాం రెడ్డి, గోపిరెడ్డి రమణయ్య, రామాపురం గ్రామం వైఎస్ఆర్సిపి నాయకులు యాకోబు మరియు చర్చి సంఘ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధిగా లోమడ మురళీమోహన్ యాదవ్

విశాలాంధ్ర -సింహాద్రి పురం :కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధిగా గురిజాల గ్రామానికి చెందిన లోమడ మురళీమోహన్ యాదవ్‌ను టిడిపి అధిష్టానం ప్రకటించారని తెలిపారు ఈ మేరకు మురళీమోహన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ఎప్పటికప్పుడు ప్రభుత్వ అభివృద్ధికి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట మరింత పెంచేందుకు తమ శక్తి వంచనా లేకుండా కృషి చేస్తామన్నారు. కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పదవికి తన పేరును ప్రతిపాదించిన టిడిపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి నాయకత్వంలో దిశానిర్దేశంతో పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో క్రమశిక్షణతో పని చేస్తామని ఆయన తెలిపారు . తమపై నమ్మకంతో అ కడప జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

విద్యుత్ షాక్ విద్యార్థినికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -మదనపల్లె:అన్నమయ్య జిల్లా, మదనపల్లె మండలం లో 4 వ తరగతి విద్యార్థిని మిద్దీమీద ఆడుకుంటూ ఉండగా గురువారం విద్యుత్ షాక్ గురై తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం మదనపల్లి పట్టణ పరిధిలోని జగన్ కాలనీలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల మేరకు వివరాలు... జగన్ కాలనీలో నివాసం ఉంటున్న ఆనంద శ్రావణిల కుమార్తె రెడ్డి ప్రసన్న (10) అదే వీధిలోని నిర్మలమ్మ ఇంటిపై సహచర పిల్లలతో కలిసి ఆడుకుంటు ఉంది. అదే సమయంలో మిద్దె పై వేలాడుతున్న11కేవి విద్యుత్ వైర్లు రెడ్డి ప్రసన్నకు తగలడంతో విద్యుత్ ఘాతం కు గురై తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, బాలిక పరిస్థితి విషమించడంతో వెంటనే తిరుపతి రియాకు వెళ్లాలని రెఫర్ చేశారు. కుటుంబీకులు బాలికను వెంటనే తిరుపతి రుయాకు తరలించారు. మదనపల్లె మండలంలో వరుస విద్యుత్ ప్రమాదాలు రోజు రోజుకు పెరిగి పోతున్నదని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తుమ్మలగుంటలో శరవేగంగా వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు : చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శరవేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. డిసెంబర్ 30వ తేదీన నిర్వహించే వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గురువారం ప్రత్యేకంగా సమీక్షించారు. ఆలయంలోని కల్యాణ మండపంలో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశమై చర్చించారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉదయం 3.30 గంటల నుంచే వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు కల్పించేలా పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఆలయం ముఖద్వారంతో పాటు వైకుంఠ ద్వారాన్ని సువాసనలు వెదజల్లే పరిమళ భరిత పుష్పాలు, పత్రాలతో భక్తులను ఆకట్టుకునేలా అలంకరణ చేయాలన్నారు. ప్రతి ఏటా తెచ్చినట్టుగానే దేశ, విదేశాల నుంచి పువ్వులు తీసుకురావాలని సూచించారు. తిరుపతి నగరంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చే భక్తులు అందరికీ వీలైనంత త్వరగా స్వామి దర్శనం కల్పించేలా ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుని పనిచేయాలన్నారు. ఆలయం ముందు సర్వదర్శనానికి ఏర్పాటు చేసిన క్యూలైన్లలో భక్తులు ఆగకుండా ముందుకు కదులుతూ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీఐపీలు, వీవీఐపీలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్‌ల నుంచి లోనికి అనుమతించి సామాన్య భక్తులకు ఆటంకం లేకుండా చూడాలన్నారు. అలాగే గోవిందమాల ధరించిన భక్తులకు ప్రత్యేక దర్శన సదుపాయం లేనప్పటికీ త్వరగా దర్శనం కలిగించేలా చూడాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా పొరబాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆలయం వద్ద శరవేగంగా సాగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. తుమ్మలగుంట గ్రామ శివార్లలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినందున వాహనాలను అక్కడే పార్క్ చేసి ఆలయం వద్దకు భక్తులు నడచి రావాలని, ఈ మేరకు గ్రామస్తులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఆలయం ముందు నుంచి లోపల వరకు ఏర్పాటు చేసే క్యూలైన్లను పటిష్ఠంగా ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తుల మధ్యన తోపులాటలు, తొక్కిసలాటలకు తావు లేకుండా నెమ్మది కదిలేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైకుంఠ ద్వారంలో కూడా ఎక్కువ సమయం గడపకుండా భక్తులను త్వరగా పంపించేందుకు నిరంతరాయంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. వైకుంఠ ద్వారంలో పువ్వులను భక్తులు తుంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆలయం బయట తీర్థ ప్రసాదాలు అందించేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులకు సూచనలు చేశారు.వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఉదయం 6 నుంచి రాత్రి 12 గంటల వరకు క్యూలైన్లతో పాటు దర్శనం పూర్తి చేసుకుని తిరిగి వెళ్లే భక్తులకు నిరంతరాయంగా అన్న ప్రసాదాలు పంపిణీ చేయాలని ఆలయ సిబ్బందికి సూచించారు. గర్భాలయంలో ఎక్కువ సమయం, అర్చన, హారతులు పెట్టి సామాన్య భక్తులకు దర్శనం ఆలస్యం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ ఈవో సుబ్బరామిరెడ్డికి సూచించారు. గతంలో జరిగిన ఏర్పాట్లకు ఏమాత్రం తగ్గకుండా భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు అందరూ కలసికట్టుగా పనిచేయాలన్నారు. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్షలో ఆలయ అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

108 కోట్లతో సర్వేపల్లిలో ఆర్డీఎస్ఎస్ పనులు--ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులోని ఆర్ అండ్ బీ అతిథిగృహంలో ఎస్ఈ రాఘవేంద్రంతో కలిసి ఈఈ, డీఈ, ఏడీ, ఏఈలతో ఎంఎల్ఏసోమిరెడ్డిచంద్రమోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ63 ఫీడర్ల పరిధిలో రూ.108 కోట్లతో పనులు చేపట్టినట్లునిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచన చేశారు. 11 ఫీడర్ల పరిధిలోపనులుపూర్తయినట్లు, 19 ఫీడర్ల పరిధిలో పనులు ప్రారంభం కాలేదని, మిగిలిన ఫీడర్ల పరిధిలో వివిధ దశల్లో పనులు జరుగుతున్నట్లు అధికారులు ఆయనకు వెల్లడి చారు. అదనపు సిబ్బందిని సమీకరించుకుని నిర్దేశిత సమయంలో పనులన్నీ పూర్తి చేయాలని సోమిరెడ్డి

ముక్కోటికిపకడ్బందీగాఏర్పాట్లు : మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా ప్రజల ఆరాధ్య దైవం శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ముక్కోటి మహోత్సవాలకు విచ్చేసే వేలాది ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. ఈనెల 30వ తేదీ మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా రంగనాయకులపేటలో కొలువై ఉన్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లపై మంత్రి నారాయణ ఆధ్వర్యంలో బుధవారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేలాదిగా విచ్చేసే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. ఏకాదశి తర్వాత పదిరోజుల పాటు ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని, ఏకాదశి రోజు 50 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. 493 మంది పోలీసులతో బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేవాలయ ఆవరణను అందమైన విద్యుత్ దీపాలతో అలంకరించవలసిందిగా, దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచవలసిందిగాను, అలాగే క్యూ లైన్ లో ఉన్న భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించవలసిందిగా మున్సిపల్ అధికారులను కోరారు. అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. దేవాలయం ఎదురు రోడ్డులో వాహనాల నియంత్రణకు, అలాగే క్రౌడ్ మేనేజ్మెంట్‌కు తగినంత పోలీస్ సిబ్బందిని నియమించాలన్నారు. క్యూలైన్ల క్రమబద్ధీకరణ, ఇతర సేవలకు అవకాశముంటే మహిళా పోలీసులను నియమించి, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాల్సిందిగా కోరారు. దైవదర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సంత ృప్తికర సేవలు అందించాలన్నారు. అలాగే వయోవ ృద్ధులు, చంటి పిల్లలు తదితరులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సందర్భంగా ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించారు. భక్తులకు అందుబాటులో దర్శన టికెట్లు:భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శనం రూ.50 కాగా, శీఘ్ర దర్శనం రూ. 200గా నిర్ణయించినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. తేది.26.నుండి 30 వరకు రూ.200 దర్శన టిక్కెట్లు దేవాదాయ శాఖ అధికారిక వెబ్‌సైట్ www. aptemples.org లేదా ఏపీ టెంపుల్స్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని, తేది.28.12.2025 నుండి దేవస్థాన టిక్కెట్ కౌంటర్ వద్ద కూడాటిక్కెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. వెల్లడించారు.జిల్లాదేవాదాయ శాఖ అధికారికోవూరుజనార్దన్ పాల్గొన్నారు.